సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
శుక్రవారం 1 డిసెంబర్ 2023 : పేజీలు 8

# పోలింగ్ ప్రశాంతం


▶▶ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో గతంలోకన్నా తగ్గిన ఓటింగ్ శాతం ▶▶ కేవలం 44.20 శాతమే ఓటింగ్ ▶▶ తగ్గిన ఓటింగ్ శాతం ఎవరికి లాభించేనో?...విజయం ఎవరిని వరించేనో??... ▶▶ ఓటింగ్ సరళిపై ఎవరి ధీమా వారిదే?...




వెంగళరావునగర్, మేజర్న్యూస్: ఎట్టకేలకు రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు గురువారం కొన్ని చెదురు మదురు సంఘటనలు మినహా మొత్తానికి ప్రశాంతంగా ముగిశాయి. రాష్ట్రంలోని ఇతర జిల్లాలతో పోలిస్తే హైదరాబాద్ నగరంలోనే పోలింగ్ శాతం చాలా తక్కువగా (39.97 శాతం) నమోదైంది. ముఖ్యంగా జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజ కవర్గంలో గత రెండు అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే ఈసారి ఓటింగ్ శాతం తక్కువగా నమోదైంది. కేవలం 44.20 శాతం ఓట్లు మాత్రం ఈ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో నమోదైనట్లు అధికారులు పేర్కొంటున్నారు. కాగా గత ఎన్నికల్లో ఇంతకన్నా ఎక్కువగానే ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 2014 ఎన్నికల్లో 50.18 ఓటింగ్ శాతం, 2018 ఎన్నికల్లో 45.61 ఓటింగ్ శాతం నమోదైంది. ఈ ఎన్నికల్లో మాత్రం మరింత తక్కువగా కేవలం 44.20 ఓటింగ్ శాతమే నమోదైంది. అదికూడా మధ్యాహ్నం వరకు అన్ని డివిజన్లలో మందకొడిగా సాగిన పోలింగ్ సాయంత్రం అయ్యేసరికి కొంచెం పుంజుకుంది. ఇక కాలనీల్లో కంటే బస్తీల్లోనే కాస్త మెరుగ్గా ఓటింగ్ సరళి కనిపించింది. ఈసారి ఎన్నికల్లో ఓటింగ్ శాతం తగ్గడానికి ఎన్నికల పరిశీలకులు చాలా కారణాలను పేర్కొంటున్నారు. మిగతా 2లో

# ఈవీఎంలను భద్రపరచండి

## -జిల్లా ఉప ఎన్నికల అధికారి అనుదీప్ దురిశెట్టి






సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃతెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఏన్నికలను పురస్కరించుకుని గురువారం జరిగిన ఏన్నికల్లో భాగంగా జంట నగరంలోని 15 నియోజకవర్గాలకు సంబంధించిన ఈ.వి.ఎం. మిషన్లను సంబంధింత పోలింగ్ కేంద్రాలనుంచి డి.ఆర్.సి. కేంద్రానికి జాగ్రత్తగా తీసుకువచ్చి భద్రపరిచే కార్యక్రమాన్ని చాలా పకడ్బందిగా త్వరగా పూర్తి చేయాలని హైదరాబాద్ జిల్లా ఉప ఏన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన ప్రత్యేకంగా నాంపల్లి,కార్వాన్, గోషామహల్, చాంద్రాయణ్ గుట్ట, చార్మినార్,యాకుత్‌పురా, అంబర్‌పేట్ నియోజకవర్గాలకు చెందిన డి.ఆర్.సి.లను సందర్శించి,అక్కడ ఈ.వి.ఎం.ల స్వీకరణకు చేపట్టిన ఏర్పాట్లను ఆయన ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా రిటర్నింగ్ అధికారులు,ప్రత్యేక అధికారులనుద్దేశించి మాట్లాడుతూ మిగతా 2లో

# ఓటు హక్కు వినియోగించుకున్న జనసేన అభ్యర్థి కుటుంబ సభ్యులు



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: ఓటు హక్కు వినియోగించుకున్న కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ అభ్యర్థి మమ్మారెడ్డి ప్రేమ కుమార్ కుటుంబ సభ్యులు.

# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సీపీ స్టీఫెన్ రవీంద్ర





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : తెలంగాణ శాసనసభ ఎన్నికల సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరణిని పరిశీలించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని శేరిలింగంపల్లి,కూకట్ పల్లి, కుత్బుల్లాపూర్, నిజాంపేట్, గౌలిదొడ్డి, నానక్రాంగూడ కాలనీ, కే పి హెచ్ బి కాలనీ, గోపనపల్లి హాఫీజ్ పేట్, లంబాడి తండా, జీడిమెట్ల, జగద్గిరిగుట్ట లోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. మాదాపూర్, బాలానగర్ జోన్ పరిధిలోని కె పి హెహ్ బి కాలనీలో గల మలేషియా టౌన్ షిప్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. అలాగే కుత్బుల్లాపూర్, నిజాంపేట్ లో గల జడ్పీహెచ్ఎస్ స్కూల్ లలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను కూడా కమిషనర్ సందర్శించారు. నానక్రాంగూడ, గౌలిదొడ్డి ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన కేంద్రాలను కూడా పరిశీలించారు. న్యూ హాఫీజ్ పేట్ లోనీ ఆదిత్య నగర్ లో గల న్యూ హోలీ స్కూల్ లో కూడా పోలింగ్ సరళిని పరిశీలించారు. గోపనపల్లి తండాలోని ఎం ఎం పి ఎస్ పాఠశాలను కూడా పోలీస్ కమిషనర్ సందర్శించారు. పోలీస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర సైబరాబాద్ లోగల కమాండ్ అండ్ కంట్రోల్ సెంట్రల్ లోని పబ్లిక్ సేఫ్టీ ఇంటిగ్రేటెడ్ ఆపరేషన్ సెంటర్ నుంచి పోలింగ్ కేంద్రాల వద్ద ఉన్న క్యూఆర్టి వాహనాలకు అమర్చిన జి ఐ ఎస్ వ్యవస్థ నుంచి రియల్ టైం లొకేషన్ ఎప్పటికప్పుడు పోలింగ్ సరళిని పరిశీలించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ వెంట మాదాపూర్ డిసిపి సందీప్, బాలానగర్ డిసిపి శ్రీనివాసరావు, ఏసీపి మాదాపూర్ శ్రీనివాస్, ఏసిపి బాలానగర్ గంగారం, బాచుపల్లి ఇన్స్పెక్టర్ సుమన్, జీడిమెట్ల ఇన్స్పెక్టర్ పవన్, గచ్చిబౌలి ఇన్స్పెక్టర్ జేమ్స్ బాబు, కే పి హెచ్ బి ఇన్స్పెక్టర్ వెంకటేష్ తదితరులు ఉన్నారు.

సూర్య

శుక్రవారం
1 డిసెంబర్ 2023

## ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లను లార్డ్స్ ఇంజనీరింగ్ కళాశాల స్ట్రాంగ్ రూముకు తరలింపు

రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 30):అసెంబ్లీ ఎన్నికలు పోలింగ్ ముగిసింది.ఎన్నికల అనంతరం గురువారం ప్రత్యేక వాహనాల్లో భారీ పోలీసు సెక్యూరిటీ మధ్య ఈవీఎంలు,వీవీ ప్యాట్‌లను రాజేంద్రనగర్ హిమాయత్ సాగర్ లార్డ్స్ ఇంజనీరింగ్ కళాశాలకు తరలించారు.ప్రజలిచ్చిన తీర్పు ఈవీఎంలలో నిక్షిప్తమైంది.ఎమ్మెల్యేల భవిష్యత్తును నిర్ణయించే ఈవీఎంలు, వీవీప్యాట్‌లను ఓట్లు లెక్కించే డిసెంబర్ 3 న వాటిని తెరుస్తారు.వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం, వీవీ ప్యాట్‌లను స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచారు.సీసీ కెమెరాల నిఘా పర్యవేక్షణ, ప్రత్యేక పోలీసు రక్షణ స్ట్రాంగ్ రూములకు ఏర్పాటు చేశారు.స్ట్రాంగ్ రూములో ఈవీఎంలను భద్రత పరిచి గదులను సీజ్ చేశారు.మూడంచెల భద్రత, సాంకేతిక నిఘా పర్యవేక్షణలో ఈవీఎం,వీవీ ప్యాట్‌లను భద్రపరచడం జరుగుతుందని రాజేంద్రనగర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి మల్లయ్య తెలిపారు.

## శంషాబాద్‌లో ప్రశాంత వాతావరణంలో ముగిసిన పోలింగ్





శంషాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 30) : శంషాబాద్ మండల, మున్సిపల్ వ్యాప్తంగా ఎలాంటి ఘటనలు లేకుండ ప్రశాంత వాతావరణంలో ఓటర్లు తమ ఓటు హక్కుని వినియోగించుకున్నారు. ఉదయం ఏడు గంటలకు మొదలైన పోలింగ్ సరళి ఉతయం కొంత మందకొడిగా జరిగిన మధ్యహానం వరకు బాగాపుంజుని ఓటర్లు తమ ఓటును వినియోగించుకున్నారు. శంషాబాద్ మండల,మునిపల్ వ్యాప్తంగా మెత్తం ఓటర్లు 87,256 వుండగా 58,246 మంది తమ ఓటు హక్కుని వినియోగించుకున్నారు. మెత్తంగా శంషాబాద్ వ్యాప్తంగా 66.753 శాతం పోలింగు నమోదు జరిగింది. ఎంత చేసిన ఈసారి ఓటరు నాడి పసిగట్టడం కష్టమే మూడవ తారీకు వరకు వేచి చూడాలిమరి ఏరుగుతుందో నేతల భవితవ్యం ఎలా వుండబోతోంది.

## రాజేంద్రనగర్ నియోజకవర్గం పోలింగ్ 44.3 శాతం...

మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 30)ః తెలంగాణ శాసన సభ ఎన్నికలు నేపద్యంలో రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని 44.3 శాతం పోలింగ్ జరిగిందని రాజేంద్రనగర్ రిటర్నింగ్ ఆఫీసర్ ప్రకటనలో తెలిపారు. ఆదివారం 3వ తారీకున పోలింగ్ రిజల్ట్స్ 7 గంటల నుండి ప్రారంభం అవుతాయని అన్నారు.

## 12వ,13వ డివిజన్లో యువకులు సబితమ్మ కు పూర్తి మద్దతు



బాలాపూర్ మేజర్ న్యూస్ (నవంబర్ 30); ఎం ఎం సి లోని 12వ,13వ డివిజన్లో ఉన్న యువత భారత రాష్ట్ర సమితి అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డికి పూర్తి మద్దతు ఓటుతో తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 12వ డివిజన్ కార్పొరేటర్ ఇంద్రవత్ రవి నాయక్, 13వ డివిజన్ కార్పొరేటర్ నంద కుమార్ (నందు) లతో పాటు యువత వారి అమూల్యమైన ఓటుతో మహేశ్వర నియోజకవర్గ భారత్ రాష్ట్ర సమితి అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి కి సంపూర్ణంగా మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్ నాయక్, రవి నాయక్, దేవా, శ్యామ్, ప్రసాద్, గోపాల్, బాబా, వెంకటేష్, సాయి, శైలేష్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ ప్రశాంతం

***మొదటిపేజీ తరువాయి...*** చాలా వరకు ఇక్కడి ప్రజలు గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చి నివసిస్తున్న వారే కావడం, వారు తమ స్వగ్రామాల్లో కూడా ఓటు కలిగి ఉండడంతో వారంతా ఓటు వేయడానికి అక్కడికి వెళ్లిపోవడం ఒక కారణం కాగా, మరికొందరు తమకు రాజకీయ పార్టీల వారు డబ్బులు ఇవ్వలేదు, మేమెందుకు ఓటు వెయ్యాలి... అని కొన్ని బస్తీల్లో ఓటు వేయకుండా ఉండిపోయినట్లు తెలిసింది. వీరిలో మరికొందరికి ఎన్నికలపై ఆసక్తిలేక, ఇంకొందరు పోలింగ్ బూత్‌ల ప్రాంతాలకు వెళ్లడానికి సరైన సూచనలు లేక, ఎన్నికల ప్రాముఖ్యత గురించి సరైన అవగాహన లేక కూడా ఈ విధంగా పలు కారణాలతో పోలింగ్‌కు దూరంగా ఉండిపోవడంతో ఓటింగ్ శాతం పడిపోయినట్లు పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ఏదేమైనప్పటికీ జూబ్లీహిల్స్‌లో తగ్గిన ఓటింగ్ శాతంపై ప్రధాన రాజకీయ పార్టీల వారు ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈసారి ఎన్నికలు తమకే అనుకూలంగా ఉన్నాయంటే, తమకే అనుకూలంగా ఉన్నాయి, తామే గెలుస్తున్నామంటూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నప్పటికీ లోలోపల అందరికీ భయంగానే ఉన్నట్లు కార్యకర్తలు పేర్కొంటున్నారు. ఏదెలా ఉన్నా మరో రెండు రోజుల్లో (డిసెంబర్, 3న) నేతల భవితవ్యం తేలిపోనున్న నేపథ్యంలో ప్రస్తుతానికి మాత్రం ఎవరి అంచనాల్లో వారున్నారు. అయితే ఎవరు అందలం ఎక్కుతారో, ఎవరికి అధికారం అందకుండా పోతుందో...ఓటరు దేవుళ్ల తీర్పు ఎలా ఉండనుందో...మరో రెండు రోజులు వేచి చూడక తప్పదు.

# ఈవిఎంలను భద్రపరచండి

***మొదటిపేజీ తరువాయి...*** ఈ.వి.ఎం.లు సేకరించి వాటిని చాలా జాగ్రత్తగా భద్రపరచాలని ఆయన చెప్పారు. ఈ.వి.ఎం.ల స్వీకరణకు సెక్టార్‌ల వారిగా కౌంటర్‌లను ఏర్పాటు చేయాలని పోలింగ్ కేంద్రాల వారిగా అధికారులను పిలిచి వారి దగ్గరనుంచి ఈ.వి.ఎం.లను,ఇతర సామాగ్రిని తనిఖీ చేసి,స్ట్రాంగ్ రూమ్‌ల్లో భద్రపరచాలని కలెక్టర్ అన్నారు. ఈ.వి.ఎం.లు ఏలా స్వీకరించాలనే విషయంపై అధికారులకు కలెక్టర్ తగిన సూచనలు చేశారు. ఈ సూచనలు అనుసరిస్తే ఏలాంటి ఇబ్బంది లేకుండా త్వరగా పూర్తి అవుతుందని,పోలింగ్ అధికారులకు భోజన ఏర్పాట్లుకూడ త్వరగా పూర్తి చేయాలన్నారు. అందరికి అందేటట్లు చూడాలని,పోలింగ్ అధికారులను ఏక్కువ సేపు కౌంటర్ల దగ్గర వేచి ఉండకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని,కలెక్టర్ గురువారం లంగర్‌హౌజ్‌లోని కేంద్రీయ విద్యాలయంలో ఏర్పాటు చేసిన 13 పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడ జరుగుతున్న పోలింగ్‌ను పరిశీలించారు. అక్కడి అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడుతూ ఓటర్లకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా తగిన సమాచారం ఇచ్చి ఓటింగ్ త్వరగా జరిగేటట్లు చూడాలని, పోలింగ్ అధికారులకు ఏవైనా సమస్యలు ఉంటే రిటర్నింగ్ అధికారుల దృష్టికి తీసుకెళ్ళి వాటిని సరిచేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు,ప్రత్యేక అధికారులు,సహాయ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.





జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో పలు పోలింగ్ బూత్ లను సన్దహర్శించిన ఏఐసీసీ జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నవీన్ యాదవ్ జూబ్లీహిల్స్/ మేజర్ న్యూస్



# కాంగ్రెస్ విజయం ఖాయం

**-శేరిలింగంపల్లిలో జగదీశ్వర్ గౌడ్ గెలుపు తథ్యం**

**-ఓటు హక్కు వినియోగించుకున్న సత్తూరు శిరీష**



కే పి హెచ్ బీ కాలనీ, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని శేరిలింగంపల్లి నియోజకవర్గం మహిళా కాంగ్రెస్ నాయకురాలు సత్తూరు శిరీష ధీమా వ్యక్తం చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ లో సత్తూర్ శిరీష ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్ గెలువు తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. ఓటు ఉన్నవారు నూటికి నూరు శాతం ఉపయోగించుకొని పాలకులకు ఓటు వేస్తే నిజమైన ప్రజాస్వామ్యం ఫద్వర్లుతుందని అన్నారు. ఐదేళ్లకోసారి వచ్చే ఎన్నికలు నేతల తలరాతలు మార్చేది ఓటు వజ్రాయుధమన్నారు. పవిత్రమైన ఓటు వేసి రాబోయే ఐదేళ్లకు సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే విధంగా ఓటర్లు సహకరించక పోవడం దురదృ ఎష్టకరమన్నారు. భవిష్యత్తులోనైనా యువత ఓటు హక్కును వినియోగించుకొని మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకునే విధంగా వ్యూహ రచన చేసుకోవాలని సూచించారు.

# ప్రధాని మోడీ ఒక యుగ పురుషుడు

**-ఆయనను కలుసుకోవడం నా అదృష్టం**

**-బీజేపీ ఎస్సీ మోర్చా నగర ఉపాధ్యక్షులు బరిగెల జ్ఞానేశ్వర్**



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: ప్రధాని నరేంద్ర మోడీ ఒక యుగ పురుషుడని, ఆయనను కలుసుకోవడం నా అదృష్టం అంటూ బీజేపీ ఎస్సీ మోర్చా నగర ఉపాధ్యక్షులు బరిగెల జ్ఞానేశ్వర్ సంతోషం వ్యక్తం చేశారు. ఇటీవల ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నగరానికి విచ్చేసిన సందర్భంగా అమీర్‌పేట్‌లోని గురుద్వారా దర్శనానికి విచ్చేశారు. ఆ సందర్భంగా ప్రధాని మోడీకి స్వాగతం పలికే బాధ్యతను నిర్వహించిన వారిలో బరిగెల జ్ఞానేశ్వర్ కూడా ఉన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని జ్ఞానేశ్వర్ 'మేజర్‌న్యూస్'తో మాట్లాడుతూ భారత ప్రధాని ఒక యుగ పురుషుడని, 140 కోట్ల భారత ప్రజల ఆరాధ్య దైవమని, ఆయనను కలవడం నిజంగా నా అదృష్టమంటూ పొంగిపోయారు. ఇది నిజంగా తన జీవితంలో మర్చిపోలేని జ్ఞాపకంగా గుర్తుంచుకుంటానని బరిగెల జ్ఞానేశ్వర్ సంతోషం వ్యక్తం చేశారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు



తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం లోని కె పి హెచ్ కాలనీ భాష్యం స్కూల్లో సీనియర్ జర్నలిస్ట్ విద్య వెంకట్ – మాధవి దంపతులు.

## పోలింగ్ సరళి పరిశీలించిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఎన్నికల సరళి పరిశీలనలో భాగంగా టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్ మున్సిపాలిటీ, కొంపల్లి మున్సిపాలిటీ, ఎనిమిది జిహెచ్ఎంసి డివిజన్ లలో పోలింగ్ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అదే విధంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి కోలన్ హనుమంత్ రెడ్డి భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ బొంగునూరి ప్రభాకర్, కొంపల్లి మాజీ సర్పంచ్ దేవేందర్, ఏ బ్లాక్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్ గౌడ్, బి బ్లాక్ ప్రెసిడెంట్ బొంగునూరి శ్రీనివాస్, దుండిగల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు మద్దికుంట నవీన్ రెడ్డి, కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడు బైరి ప్రశాంత్ గౌడ్, బౌరంపేట్ మాజీ సర్పంచ్ మిద్దెల యాది రెడ్డి, నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్, 126 డివిజన్ ప్రెసిడెంట్ గడ్డమీది భరత్ గౌడ్, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అరుణ్ రెడ్డి, దుండిగల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొంటు సుమన్, దుండిగల్ మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతకింది సురేష్, కొంపల్లి మునిసిపాలిటీ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఇబ్రహీం, ఆర్కల విజయ్ గౌడ్, అదిరెడ్డి నిషాంత్ రెడ్డి, మిద్దెల సీతారాం రెడ్డి పాల్గొన్నారు.



కార్తీక మాసోత్సవంలో భాగంగా కమలానగర్ సహస్ర లింగేశ్వర ఆలయంలో గురువారం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా శివ పార్వతుల కల్యాణోత్సవం నిర్వహించారు. స్కూళ్లకు కార్యాలయాలకు సెలవు రోజు కావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి, ఆలయ మేనేజర్ సిహెచ్ శ్రీనివాసరావు పర్యవేక్షణలో, ప్రధాన అర్చకులు సురేష్ శర్మ వేద మంత్రోచ్చారణలో కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు దిలీప్ శర్మ, శంకరయ్య స్వామి, రామాచార్యుల ఆలయ సిబ్బంది సురేంద్ర, మాజీ చైర్మన్ జ్ఞానేశ్వర్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.



వృద్ధులు,కుటుంబసభ్యులతో పాటు ప్రథమంగా యువకులు ఓటు వేయడం ఈ ఎన్నికల్లో పలు పోలింగ్‌స్టేషన్లలో కన్పించింది. జరిగింది. –ముషీరాబాద్,మేజర్‌న్యూస్



జూబ్లీహిల్స్‌లో పోలింగ్ బూత్‌లు సందర్శించిన కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభ్యర్థి అభ్యర్థి అజారుద్దీన్ . జూబ్లీహిల్స్/ మేజర్ న్యూస్

## యూరో కిడ్స్ ప్రాంతంలో డా. సోనల్ హెల్త్ కేర్ సెంటర్‌లో ఉచిత ఫైర్‌బ్రో స్కాన్ శిబిరం









సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హిమాయత్‌నగర్ యూరో కిడ్స్‌లోగల డా. సోనల్ హెల్త్ కేర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఉచిత ఫైర్‌బ్రో స్కాన్ శిబిరం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సంఘ సేవకుడు రిధేష్ జాగిర్దార్,దినేష్ గోసలర్,బసంత్‌రాజ్ భల్‌గాట్,ప్రకాష్ గూగాలియా,ఎం.డి. ముస్తఫా, ఇందిరా గోసర్, తోరల్ జాగిర్దార్‌లు పాల్గొని ప్రత్యేకంగా డా. సోనల్ జైన్‌కు స్మృతి చిహ్నం అందజేసి ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు. ఉచిత వైద్య శిబిరానికి పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని,తమకు కావల్సన వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయని వారు చెప్పారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న టి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్. ముజీబ్‌హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గురువారం జరిగిన అసెంబ్లీ ఏన్నికల్లో భాగంగా టి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్.ముజీబ్‌హుస్సేనీ ప్రత్యేకంగా తన ఓటు హక్కును బంజారహిల్స్‌లోని పోలింగ్ కేంద్రంలో సద్వినియోగం చేసుకున్నారు.

## హాకింపేట్‌లోని పోలింగ్ బూత్‌లో తన ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్న కార్వాన్ మజ్లీస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కౌసర్‌మోహియుద్దీన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃరాష్ట్ర అసెంబ్లీ ఏన్నికలను పురస్కరించుకుని గురువారం జరిగిన ఏన్నికల్లో మజ్లీస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గం ఏమ్మెల్యే అభ్యర్థి కౌసర్‌మోహియుద్దీన్ హాకింపేట్‌లోని పోలింగ్ బూత్‌లోకివెళ్ళి తన ఓటును సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ మాట్లాడుతూ కార్వాన్‌లో మజ్లీస్ పార్టీదే విజయమని,స్థానిక ప్రజలు మజ్లీస్ పార్టీకే ఓటువేసి తనను మరోసారి గెలిపిస్తున్నారని, తాను హ్యాట్రిక్ రికార్డును సాధించడం ఖాయమని ఆయన ధీమాను వ్యక్తం చేశారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న నాంపల్లి బి.ఆర్.ఎస్. ఎమ్మెల్యే అభ్యర్థి సిహెచ్.ఆనంద్‌కుమార్ గౌడ్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃబి.ఆర్.ఎస్. నాంపల్లి నియోజకవర్గం ఏమ్మెల్యే అభ్యర్థి సిహెచ్. ఆనంద్‌కుమార్‌గౌడ్ గురువారం కోఠిలోని హనుమాన్ వ్యాయామశాల హైస్కూల్‌లో తన కుమార్తె ప్రియాంక గౌడ్‌తోకల్సి తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు.



రాజీవ్‌నగర్‌లో తమ ఓటు హక్కు వినియోగించుకున్న బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షులు కిలారి మనోహర్ దంపతులు.

వెంగళరావునగర్, మేజర్‌న్యూస్.

## ఎల్బీనగర్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న డా. అజయ్‌కుమార్ యాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃప్రజా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్‌కుమార్‌యాదవ్ ఎల్బీనగర్‌లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. పౌరుడిచేతిలో ఉన్న వజ్రాయుధం లాంటి ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగిచంకోవడం ద్వారా మంచి సమాజ నిర్మాణం కోసం చట్ట సభలకు మంచి నాయకులను పంపగలిగిన వారం అవుతామన్నారు.

## ఓటు వేసిన చందానగర్ కార్పొరేటర్ దంపతులు మంజుల రఘునాథ్ రెడ్డి



చందానగర్,మేజర్ న్యూస్ : అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా గురువారం చందానగర్ డివిజన్ కార్పొరేటర్ దంపతులు మంజుల రఘునాథ్ రెడ్డి తమ ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. చందానగర్ లోని ఎం ఎన్ ఆర్ స్కూల్ ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



### డి.పి.ఎస్ స్కూల్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి దంపతులు

వనస్థలిపురం, మేజర్‌న్యూస్ః తెలంగాణ ఎన్నికల్లో భాగంగా బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి తన సతీమణి కవితతో కలిసి డివిజన్ పరిధిలోని డి.పి.ఎస్ స్కూల్‌లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## వనస్థలిపురంలో ఓటు హక్కు వినియోగించుకున్న సంజయ్ కుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్ర ఎన్నికలను పురస్కరించుకొని ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని వనస్థలిపురంలో స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కె. సంజయ్‌కుమార్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. స్వాతంత్ర్య భారత దేశంలో వజ్రాయుధం లాంటి ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సంజయ్ ఆకాంక్షించారు.

## ఎల్బీనగర్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న స్వతంత్ర అభ్యర్థి డా. వీర భోగ వసంతరాయులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణ ఎన్నికల్లో భాగంగా ఎల్బీనగర్ నియోజకవర్గం స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్ధి డాక్టర్ వీర బోగ వసంత రాయలు కుటుంబ సభ్యులతో కలిసి ఎల్బీనగర్‌లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. మార్పు కోసం యువత రాజకీయాల్లోకి రావాలని, మన కోసం, మన పిల్లల భవిష్యత్ కోసం మార్పు ఎంతో అవసరమని ఈ సందర్భంగా డా. వసంత రాయలు అభిప్రాయం వ్యక్తం చేశారు.

### ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్న బి.ఆర్.ఎస్. కార్వాన్ ఎమ్మెల్యే అభ్యర్థి మిత్ర కృష్ణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃబి.ఆర్.ఎస్. కార్వాన్ ఏమ్మెల్యే అభ్యర్థి మిత్ర కృష్ణ గురువారం కార్వాన్‌లో తన ఓటు హక్కును సమీపంలోగల పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.



ముషీరాబాద్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి పూసరాజు తన ఓటును వినియోగించుకున్నారు. తన గెలుపు పై ఆయన ధీమా వ్యక్తం చేసారు. –ముషీరాబాద్,మేజర్ న్యూస్

## తెలంగాణ పౌరుడిగా నా ఓటు హక్కు వినియోగించుకున్న... కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :తెలంగాణలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎన్నికల పోలింగ్ కొనసాగుతోంది. ఇందులో భాగంగా ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ డివిజన్ పరిధిలోని జాన్సన్ గ్రామర్ స్కూల్ లోఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ లో ఓటు వేసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం మాట్లాడుతూ డివిజన్లో ఉదయం 7 గంటల నుండే ఎన్నికలు ప్రారంభం కాగా, ప్రశాంతంగా ఎన్నికలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఓటర్లు సకాలంలో పోలింగ్ కేంద్రానికి వచ్చి నిర్ణీత సమయంలోపు ఓటు వేయాలని అభ్యర్థించారు. తెలంగాణ పౌరుడిగా నా ఓటు హక్కు వినియోగించుకుని తన బాధ్యత నెరవేర్చానని కార్పొరేటర్ సతీష్ గౌడ్ తెలిపారు. తెలంగాణలో ఓటు ఉన్న పౌరులంతా ముందుకొచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి. ముఖ్యంగా పట్టణ ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వచ్చి ఓటు వేయండి. ఓటు వేసి మీ హక్కును కాపాడుకోండి అంటూ కార్పొరేటర్ సతీష్ గౌడ్ పిలువునిచ్చారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనది

**- ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును నిస్వార్థంగా వినియోగించుకోవాలి - కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ సార్వత్రిక ఎన్నికలో భాగంగా కూకట్పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి డివిజన్ లో గీతాంజలి మోడల్ స్కూల్ బూత్ నెంబర్ 340 లో ఓటు హక్కు కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం కుటుంబసమేతంగా ఇందుమతి శ్రీరంగం, శ్రీరంగం శ్రీ సుధన్వ, శ్రీరంగం శ్రీ సుమేద్ లతో కలిసి వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ మన రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. ఓటు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనదని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఓటు ప్రతి ఒక్కరి బాధ్యత, అది ప్రతి పౌరుడి ఆయుధం, దేశ రాజకీయాలను, వవ్యస్థల ప్రక్షాళనకు ఉన్న ఒకే ఒక్క ఆయుధం అని అన్నారు.



## బూత్ నెంబర్ 59లో ఓటు హక్కును వినియోగించుకున్న పి. విజయ రెడ్డి



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ :లక్డి కపుల్ లోని డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ పోలింగ్ బూత్ లో తన ఓటు హక్కును ఖైరతాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి పి . విజయ రెడ్డి వినియోగించుకున్నారు. కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి ఉదయం పోలింగ్ బూత్ కి వెళ్ళిన విజయ రెడ్డి అక్కడ ఉన్న ఓటర్లకు అభివాదం చేశారు. అందరిని పలకరిస్తూ బూతులోకి వెళ్లి ఓటు వేశారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ఖైరతాబాద్ నియోజకవర్గంలో భారీ మెజారిటీతో గెలుస్తుందని వెల్లడించారు. తన తండ్రి జనార్దన్ రెడ్డి లాగా , ప్రజలకు సేవ చేసే అదృాఎష్టాన్ని ప్రజలు తనకు కల్పించనున్నారని అన్నారు. ప్రజలు తమ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకొని రాష్ట్ర భవిష్యత్తుకు భరోసాగా నిలిచే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. అనంతరం నాయకులతో కలిసి నియోజకవర్గంలోని పోలింగ్ బూతుల సందర్శనకు వెళ్లారు. రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమాగా తెలిపారు.

## భావితరాల భద్రత కోసం వజ్రాయుధం వంటి ఓటు హక్కును వినియోగించుకోవాలి : చైర్-పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజాస్వామ్య రక్షణ, భావితరాల భద్రత కోసం వజ్రాయుధం వంటి ఓటు హక్కును వినియోగించుకోవడం పౌరులందరి బాధ్యత అనీ, మన ప్రాంతం అన్ని రంగాల అభివృాఎద్ధికి ప్రధాన కారణం మనం వేసే ఓటే శక్తిగా పనిచేస్తుందని చైర్-పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ పేర్కొన్నారు.గురువారం దుండిగల్ మునిసిపల్ చైర్-పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ దంపతులు శంభీపూర్ లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఓటు హక్కును వినియోగించుకోవడం మనందరి బాధ్యత : కె.యం.ప్రతాప్




జీడిమెట్ల మేజర్ న్యూస్ : దేశ పౌరురులుగా ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవడం మనందరి బాధ్యత అని కె.యం.ప్రతాప్ పేర్కొన్నారు. గురువారం బూత్ నెంబర్ 504, సత్ జ్ఞాన్ హైస్కూల్లో రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కె.యం.ప్రతాప్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కె.పి. విశాల్ గౌడ్ లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. నమోదైన ప్రతిఓటరు ఎన్నికల్లో ఓటేయాలని కోరారు.

## ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలి : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రతి ఒక్క యువత తమ ఓటు హక్కు వినియో గించుకోవాలని ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు సూచించారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శంభీపూర్ ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ అమూల్యమైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న...సైబర్ సిటీ రెయిన్‌బో విష్టాస్ రాక్ గార్డెన్ బండి.మధుసూదన రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్, తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కును సైబర్ సిటీ రెయిన్బో సిస్టర్స్ రాక్ గార్డెన్ బండి మధుసూదన్ రెడ్డి ఆదివారం వినియో గించుకుంటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రశాంతంగా ఎన్నికలు జరుగుతున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.రాష్ట్ర అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లేవాళ్లకే ఓటు వేశానని తెలిపారు. తెలంగాణ పౌరుడిగా ఓటు హక్కు వినియో గించుకుని నా బాధ్యత నెరవేర్చా అని అన్నారు. అభివృాఎద్ధి కోసం పాటు పడే పార్టీకి, ఒక మంచి నాయకుడికి ఓటు వేశానని అన్నారు. తెలంగాణలో ఓటు ఉన్న పౌరులంతా ముందుకొచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి అని చెప్పారు.

వేంకటగిరి స్టార్ గ్లోబల్ స్కూల్ బూత్ 192 లో ఓటు వేసిన జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎంఎల్ఏ, కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ నాయకులూ జి.మురళి గౌడ్. జూబ్లీహిల్స్/మేజర్ న్యూస్





కుటుంబ సభ్యులతో వేంకటగిరి లో ఓటు వేసిన యూసుఫ్ గూడా కంటెస్టెడ్ కార్పొరేటర్ , బిఆర్ఎస్ పార్టీ జూబ్లీహిల్స్ నాయకులూ ఏ.సురేంద్ర యాదవ్ . జూబ్లీహిల్స్/మేజర్ న్యూస్



ధర్మపతి తో వేంకటగిరి లో ఓటు వేసిన యూసుఫ్ గూడా కంటెస్టెడ్ కార్పొరేటర్ సంజయ్ గౌడ్ . జూబ్లీహిల్స్/మేజర్ న్యూస్



వేంకటగిరి వాల్టర్ మెమోరియల్ హై స్కూల్ లో తమ ఓటు హక్కును వినియోగించుకున్న జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నవీన్ యాదవ్, రాష్ట్ర బీసీ నాయకులు చిన్న శ్రీశైలం యాదవ్ తదితరులు . జూబ్లీహిల్స్/మేజర్ న్యూస్



శేరిలింగంపల్లి నియోజకవర్గ కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్లో పాపిరెడ్డి నగర్ కాంటేస్తెడ్ అధ్యక్షుడు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి తన ఓటు హక్కును కాలనీ వాసులతో వినియోగించుకున్నారు. ఈ సంధర్బంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛందంగా సంతోషంగా పాల్గొన్న ప్రతీ ఓటర్ మహాశయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఓటు హక్కును వినియోగించుకున్న పార్టీల అభ్యర్థులు ముఖ్య నేతలు







కూకట్ పల్లి, మేజర్ న్యూస్: గురువారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూకట్ పల్లి నియోజకవర్గం చెందిన పలువురు నాయకులు కార్పొరేటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కూకట్ పల్లిలో ఎమ్మెల్సీ కురుమయ్య గారి నవీన్ కుమార్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆయన సతీమణి వడ్డేపల్లి యామిని వివేకానంద నగర్ డివిజన్లో ఓటు హక్కును వినియోగించుకున్నారు కూకట్ పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, బాలనగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, బోయిన్పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, బాలాజీ నగర్ కార్పొరేటర్ పగడాల శిరీష బాబురావు, మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్ , ప్రజా ఆలోచన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల గోపాలరావు సతీ సమేతంగా కెపిహెచ్బి కాలనీలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు, ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, తదితరులు వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# ఓటు హక్కును సద్వినియోగం చేసుకోండి : ఆశిష్ గౌలికర్



హైదరాబాద్ మేజర్ న్యూస్ :

మలక్ పేట్ నియోజకవర్గం సైదాబాద్ డివిజన్ సిల్వర్ డ్రాప్ స్కూల్ పోలింగ్ స్టేషన్లో ఓటు హక్కును వినియోగించుకున్న సైదాబాద్ బీజేవైఎం కన్వీనర్ గౌలికార్ ఆశిష్. ప్రజా స్వామ్యం పై నమ్మకం ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని ప్రజాస్వామ్యం ను రక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆశిష్ తెలిపారు.

## ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి : శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ :ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి కోన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. గురువారం గాజులరామారం తత్వ గ్లోబల్ స్కూల్ లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ అభ్యర్థి అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ బైక్ పై వచ్చి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లంతా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఓటు వేయడం మనందరి హక్కు మాత్రమే కాదని, అది మన బాధ్యత అని అన్నారు. తన గెలుపుపై ధీమా వ్యక్తం చేశారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న కోఆర్డినేటర్ రెడ్డి సతీష్ అరోరా



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా తన ఓటు హక్కును వినియోగించు కున్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం కేపిహెచ్బి డివిజన్ పరిధిలోని సరోజినీ దేవి మహిళా మండలి భవన్ బూత్ నంబర్ 312లో ఓటు వేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజల చేతిలో ఉన్న వజ్రాయుధమైన ఓటును వినియోగించుకుంటేనే ఉజ్వల భవితకు బంగారు బాటలు వేసుకోవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకొని సుపరిపాలన అందించే నాయకుడిని ఎన్నుకోవాలని సూచించారు.



చిత్రపురి కాలనీ లో తమ ఓటు హక్కును వినియోగించుకున్న చిత్రపురి సొసైటీ అధ్యక్షులు అనిల్ కుమార్ వల్లభనేని . జూబ్లీహిల్స్/ మేజర్ న్యూస్

## సాగర్ కాంప్లెక్స్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న కౌలె జగన్నాథం



వనస్థలిపురం, మేజర్ న్యూస్ః అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాగర్ కాంప్లెక్స్ కాలనీలో కుటుంబ సభ్యులతో కలిసి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.



యూసుఫ్ గూడా డివిజన్ వేంకటగిరి బూత్ నెంబర్ 178,179, 180 లలో సేవలందిస్తున్న బీజేపీ నాయకులు సిహెచ్ రాజేందర్ బృాఎందం. జూబ్లీహిల్స్/ మేజర్ న్యూస్



కూకట్ పల్లి నియోజకవర్గం కెపి హెచ్బి డివిజన్ 9వ ఫేస్ మహిళా మండలి బిల్డింగ్ లో తన ఓటు హక్కును కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు విని యో గించు కున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియో గించు కోవాలని ఓటు మన భవిష్యత్తు నిర్ణయిస్తుందని అన్నారు.



రాష్ట్రంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలలో భాగంగా వివేకానంద నగర్ లోని క్లబ్ హౌస్ లోని పోలింగ్ కేంద్రంలో కుటుంబ సమేతంగా తమ ఓటు హక్కును బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అరెకపూడి గాంధీ వినియోగించుకున్నారు. ప్రతి ఒక్కరు విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.



వేంకటగిరి వాల్టర్ మెమోరియల్ హై స్కూల్ లో ఓటు వేసిన వి.రమేష్ యాదవ్, చక్రి తదితరులు. జూబ్లీహిల్స్/ మేజర్ న్యూస్



యూసుఫ్ గూడా డివిజన్ శ్రీకృాఎష్ణ నగర్ అమరావతి స్కూల్ లో తమ ఓటు హక్కును వినియోగించుకున్న యూసుఫ్ గూడా కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్ . జూబ్లీహిల్స్/ మేజర్ న్యూస్



అంబరపేట నియోజకవర్గం, నల్లకుంట డివిజన్ లోని న్యూ నల్లకుంట లో గురువారం ఓటు హక్కును వినియోగించుకున్న అంబరపేట సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు దంపతులు



ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి తో మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ మండల పరిషత్ పాఠశాల తిరుమల నగర్ లో తల్లీ సుశీలమ్మతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్న కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు వంజరి ప్రవీణ్.

## ముషీరాబాద్‌లో పోలింగ్‌శాతం 40.28 నమోదు..

ముషీరాబాద్ నియోజకవర్గంలో 40.28 శాతం ఓట్లు పోలయ్యాయి. ఇంకా ఈ శాతం పెరిగే అవకాశం ఉంది. ఉదయం11గంటలకు 10.54శాతం పోలింగ్ శాతం తో ఉన్న పోలింగ్ 2గంటలకు 17.38 వరకు వచ్చింది. కానీ ఓట్లపోలింగ్ ముగిసే సమయానికి 40.28వరకు పెరగడం విశేషం.లె క్కలు పూర్తి అయ్యాక పోలింగ్ శాతం పెరిగే అవకాశం ఉన్నదని అధికారులు పేర్కొంటున్నారు. -ముషీరాబాద్,మేజర్‌న్యూస్



సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా బాలనగర్ మాజీ కార్పొరేటర్ కాండూరి నరేందర్ ఆచార్య బూత్ నెం 59 హోలీ మేరీ స్కూల్ ఫిరోజ్ గూడలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.



తమ ఓటు హక్కును వినియోగించుకున్న జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అజారుద్దీన్, తన యుడు అసద్. జూబ్లీహిల్స్/ మేజర్ న్యూస్



రహ్మత్ నగర్ లో తమ ఓటు హక్కును వినియోగించుకున్న కంటెస్టెడ్ కార్పొరేటర్ భవాని శంకర్. జూబ్లీహిల్స్/ మేజర్ న్యూస్



యూసుఫ్ గూడా లో తమ ఓటు హక్కును వినియోగించుకున్న జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉపేంద్ర రెడ్డి . జూబ్లీహిల్స్/ మేజర్ న్యూస్



గాంధీనగర్ డివిజన్లోని బూత్ నంబర్ 2 లేబర్ ఆఫీస్ లో తమ ఓటు హక్కును వినియోగించుకున్న ముషీరాబాద్ శాసనసభ్యులు శ్రీ ముఠాగోపాల్ ముషీరాబాద్/మేజర్ న్యూస్




తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అడ్డగుట్ట విజేత జూనియర్ కాలేజ్ లోని పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కును కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.



కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్లో ఓటు హక్కును బిజెపి మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి పట్లోళ్ల సాయినాథ్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి వినియోగించుకున్నారు. అనంతరం సాయినాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు.



శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ రంగా రావు రోజా దేవి తనయుడు ఓటు హక్కును తన తండ్రి మాధవరం రంగారావుతో కలిసి ఓటు వేశారు.



తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృాఎష్ణారావు మాతృాఎమూర్తి ఆశీర్వాదం తీసుకున్న అనంతరం ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## జల్ పల్లిలో ప్రశాంతంగా పోలింగ్ - 28వార్డులలో 55శాతం జరిగిన పోలింగ్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్30):జల్ పల్లి మున్సిపాలిటీలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనియ సంఘటనలు జరగకుండా పహాడీ షరీఫ్ పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.ఉదయం ఏడు గంటల నుండి ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం ఐదు గంటల వరకు జరిగింది.

కొన్నిచోట్ల మాత్రం సమయం ముగిసిన క్యూ లైన్ లలో ఓటర్లు వేచి ఉన్నారు. పోలింగ్ ఉదయం ప్రారంభమైనప్పుడు ఓటర్లు పెద్దగా పోలింగ్ కేంద్రాలలో కనిపించలేదు.కానీ మధ్యాహ్నం నుంచి ఓట్లు వేయడానికి ఎక్కువమంది రావడంతో క్యూ లైన్ లు నిండిపోయాయి. ఉదయం 10:గంటల వరకు 15 శాతం జరిగిన పోలింగ్, 12 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు 55శాతం పోలింగ్ జరిగింది. ఉదయం 9 గంటల వరకు పెద్దగా కనిపించని ఓటర్లు,12 తర్వాత అందరూ ఒక్కసారిగా రావడంతో గంటల కొద్ది లైన్ లో వేచి ఉండవలసిన పరిస్థితి ఏర్పడింది.

బిజెపి,బిఆర్ఎస్ మధ్య చెదురుమధురు సంఘటన జరిగిన పోలీసుల రంగప్రవేశంతో సద్దుమణిగింది.జల్ పల్లి మున్సిపాలిటీలో మొత్తం 28 వార్డులలో 73 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, 55శాతం పోలింగ్ జరిగిందని అధికారులు తెలిపారు.పహాడీ షరీఫ్, కొత్తపేట్, షాహీనగర్, వాదే ముస్తఫా లో 45శాతం పోలింగ్ జరగగా, శ్రీరామ కాలనీ,జల్ పల్లి గ్రామంలో 55శాతం పోలింగ్ జరిగింది.

# కొత్తూరు మండలంలో 78 శాతం పోలింగ్

### ఎన్నికల్లో విజయం ఏ పార్టీని వరించనుందోనంటూ మండలంలో మొదలైన ఉత్కంఠ
### మండలంలో పెరిగిన ఓటింగ్ శాతం - కాంగ్రెస్‌కు అనుకూలమంటున్న సర్వేలు





కొత్తూరు, మేజర్‌న్యూస్ (నవంబర్ 30): తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపధ్యంలో గురువారం కొత్తూరు మున్సిపాలిటీతో పాటు మండలంలోని 27 పోలింగ్ బూతులలో పోలింగ్ ప్రక్రియ సాఫీగా సాగింది. ఈ సందర్భంగా ఆయా పోలింగ్ కేంద్రాలను ఉదయం ఐదున్నర గంటల నుండి ఎన్నికల అబ్జర్వర్ చంద్రకాంత్‌డాంగే, శంషాబాద్ డిసిపి కె. నారాయణరెడ్డిలు సందర్శించి పర్యవేక్షించడంతో ఓటర్లు. పోలింగ్ కేంద్రాలకు చేరుకుని స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదే విధంగా ఇటీవల ఓటుహక్కును పొంది తొలిసారి ఓటింగ్ ప్రక్రియలో పాల్గొన్న యువత ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బుధవారం సాయంత్రమే పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది, గురువారం ఉదయాన్నే పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లను పూర్తి చేసి, మాక్ పోలింగ్ నిర్వహించి, ఓటింగ్‌ను మొదలుపెట్టారు. గురువారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కొనసాగాల్సి వుండగా కొన్ని పోలింగ్ బూతుల్లో సాయంత్రం 6-30 గంటలవుతున్నా కూడా పోలింగ్ కేంద్రాల ఆవరణలో ఓటర్లు బారులు తీరి కనిపించారు. 5గంటల లోపు పోలింగ్ బూత్ ఆవరణలో ఉన్నవారికి ఓటు వేసేందుకు అధికారులు టోకెన్లు ఇచ్చి అనుమతించారు. సాయంత్రం 6-30 గంటల వరకు కొత్తూరు మున్సిపాలిటీతో పాటు మండలంలోని అన్ని పోలింగ్ బూతుల్లో 78 శాతం ఓటింగ్ నమోదయింది. ఓటింగ్ ప్రక్రియ కొనసాగుతున్నందున మండల వ్యాప్తంగా తుది ఓటింగ్ శాతం పెరిగే అవకాశం ఉంది.గురువారం మండలంలోని వివిధ పోలింగ్ కేంద్రాలను కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డిలు వేరు వేరుగా సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు.

# చెదురుముదురు సంఘటనలతో ముగిసిన పోలింగ్





మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 30) : రాష్ట్ర వ్యాప్తంగా నిన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలు సజావుగా సాగిన, మండలంలో మాత్రం అక్కడక్కడా చెదురుముదురు సంఘటనలు చోటు చేసుకున్నాయి. మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రంతో పాటు, తాళ్లపల్లి గూడ, బండలేమూర్, చెన్నారెడ్డి గూడ గ్రామాలలో పోలీసులు లాఠీ ఝులిపించారు. మండల కేంద్రంలోని ఓ పోలింగ్ కేంద్రం వద్ద గుమిగూడిన వివిధ పార్టీల నాయకులను పోలింగ్ కేంద్రానికి దూరంగా వెళ్లాలని పోలీసులు ఆదేశించిన వినకపోవడంతో పోలీసులు లాఠీలకు పని చెప్పారు. దీంతో పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ 10 గంటల వరకు మందకొడిగా సాగిన ఆ తర్వాత ఊపందుకుంది. నోములలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలింగ్ కేంద్రం లోపలికి వెళ్లి ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు వారితో వాగ్వాదానికి దిగడంతో పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ కాశీ విశ్వనాథ్ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న బీఆర్ఎస్ నాయకులు



కందుకూరు, మేజర్‌న్యూస్ (నవంబర్ 30): కందుకూరు మండలం అగర్‌మియాగూడ గ్రామంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు వడ్డేపల్లి రేవంత్‌రెడ్డి, సర్పంచ్ ఈర్లపల్లి భూపాల్‌రెడ్డి, అంజిరెడ్డి, జంగారెడ్డి, యాదిరెడ్డి,జంగారెడ్డి, మహిపాల్‌రెడ్డి, యాదిరెడ్డిలు ఓటు వినియోగించుకున్నారు.

## ఉత్సాహంతో ఓటుహక్కు వినియోగించుకున్న కొత్త ఓటర్లు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 30):మాడ్గుల మండలంలోని 33 గ్రామపంచాయతిల పరిధిలోని గ్రామాలు, తాండాలలో కొత్తగా ఓటుహక్కు పొందిన యువతీ, యువకులు గురువారం అసెంబ్లీ ఎన్నికల ఓటింగ్‌లో ఉత్సాహంగా పాల్గొని తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా హైద్రాబాద్, ఇబ్రహీంపట్నం తదితర పట్టణాల్లో విద్యాభ్యాసం చేస్తున్న 18యేండ్లు నిండి ఓటుహక్కు పొందిన పలువురు విద్యార్థినీ, విద్యార్థులు స్వగ్రామాలకు చేరుకొని ఓటుహక్కును సద్వినీయోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నిజాయితి కలిగిన పాలకులను ఎంచుకునేందుకు ఓటుహక్కు వజ్రాయుధం లాంటిదని, ఈ ప్రాంత అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషిచేస్తారన్న నమ్మకం కల్పించినవారికే తాము తొలిసారిగా ఓటువేసినట్లు చెప్పారు.

## నేను ఓటు వేశా మీరు వేయండి - వేయించండి

**బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్**



మహేశ్వరం, మేజర్ న్యూస్ (నవంబరు 30):నేను ఓటు వేశా మీరు వేయండి వేయించలని మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. గురు వారం నాదర్ గుల్ అంబేద్కర్ నగర్ లోని ప్రాథమిక పాఠశాలలో 286 బూత్ లో ఓటు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతీ ఒక్కరూ సమయం వృథా కాకుండా ఓటు వేసి వృద్ధులు, వికలాంగులకు సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకున్నప్పుడే ప్రశ్నించే గుణం, స్వాతంత్ర్య ఫలాలు అనుభవించే హక్కు ఉంటుందని అందెల శ్రీరాములు అన్నారు.బాధ్యతగా ఓటు వేసి పోలింగ్ శాతం పెంచి భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా ఉండాలని శ్రీరాములు యాదవ్ ఆకాంక్షించారు.అధికారుల నిర్లక్ష్యం వల్ల ఒక్క ఇంట్లో ఓట్లు జంప్లింగ్ అయ్యాయని చెప్పడానికి నిదర్శనం.. తన సతీమణి అండాలు ఓటు ఒకదగ్గర... నాదీ ఒకదగ్గర వచ్చిందన్నారు.ఓటర్లు అప్రమత్తంగా ఉండి పోలింగ్ బూత్ ను తెలుసుకుని తప్పకుండా గుర్తింపు కార్డును వెంట తీసుకెళ్లాలని సూచించారు.

# పోలీస్ కమాండ్ కంట్రోల్‌ను సందర్శించిన ప్రత్యేక ఎన్నికల పరిశీలకులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకుని గురువారం బంజారాహిల్స్‌లోని టిఎస్-ఐసిసిసి బిల్డింగ్‌లోని హైదరాబాద్ పోలీస్ కమీషనరేట్ కార్యాలయంను ఎన్నికల పరిశీలకులు స్పెషల్ పోలీస్ అబ్జర్వర్ దీపక్ మిశ్రా,రిటైర్డు స్పెషల్ జనరల్ అబ్జర్వర్ ఆజయ్ వి నాయక్‌లు కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ సందీప్ శాండిల్య ఆధ్వర్యంలో 6వేల సి.సి. కెమెరాలను ఏర్పాటు చేసి హైదరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఎన్నికల ప్రక్రియ ఏవిధంగా జరుగుతున్న విషయాన్ని ఎన్నికల పరిశీలకులు వివరించారు. పోలింగ్ బూత్‌ల లోపల,బయట ప్రాంతాల్లో ఎన్నికల సరళి ప్రక్రియను ఎన్నికల పరిశీలకులు ప్రత్యేకంగా సి.సి.కెమెరాలద్వారా తిలకించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సి.పి. అడ్మిన్ పరిమళ హనా నూతన్,ఎస్.ఎం.ఐ.టి. డి.సి.పి. పుష్పా, డి.సి.పి. టి. రాధేష్ మురళి, ఎస్.పి. సురేందర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద



కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరు ఓటింగ్‌లో పాల్గొని తమ అమూల్యమైన ఓటు హక్కును వినియాగించుకోవాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు. గురువారం తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు - 2023 పోలింగ్ ప్రారంభమవగా కుత్బుల్లాపూర్ గ్రామంలోని సత్ జ్ఞాన్ హై స్కూల్ పోలింగ్ సెంటర్ నందు బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద తమ ఓటు హక్కును వినియోగించుకున్నాను. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ ప్రజాస్వామ్య బద్ధంగా ప్రభుత్వ ఏర్పాటులో కుల, మత, వర్గాలకతీతంగా ప్రతి ఒక్కరికి అందే రాజ్యాంగపరమైన హక్కు ఓటు అని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోకించుకోవలని కోరారు.



## మారుతీనగర్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి కుటుంబ సభ్యులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా గురువారం ఎల్బీనగర్ భారాస అభ్యర్థి, శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి బిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌పరిధిలోని మారుతీనగర్ కాలనీలోని ఎస్.ఎస్.ఎస్. విద్యానికేతన్ స్కూల్‌లోని పోలింగ్ బూత్‌లో తమ ఓటు హక్కును వినియోగించకున్నారు. మొదట దిల్‌సుఖ్‌నగర్‌లోని సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకునేళ్ళారు. వారి వెంట వారి సతీమణి కమలాసుధీర్‌రెడ్డి, కుమారులు ప్రీతమ్‌రెడ్డి, గౌతమ్‌రెడ్డిలు ఉన్నారు.

## ఓటు వేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ కుటుంబం



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీ కుటుంబంతో కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కూకట్ పల్లి వివేకానంద నగర్ క్లబ్ హౌస్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో సతీమణి శ్యామలాదేవి,కుమారుడు పృాఎథ్వీ గాంధీతో కలిసి గాంధీ ఓటు వేశారు.



కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభ్యర్థి అజారుద్దీన్ గెలువు కోసం తన పిలువు మేరకు పని చేసిన వాలందరికి ఏఐసీసీ జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నవీన్ యాదవ్ కృాఎతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పోలింగ్ అనంతరం నవీన్ యాదవ్ ని కలిసి పలువురు ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రచారం లో తనతో పాటు పాల్గొని, తన నమ్మకాన్ని నిలబెట్టి ప్రచారం లో విప్లవాత్మక మార్పు తీసుకువచ్చిన వాలందరికి, తనను నమ్మి కాంగ్రెస్ పార్టీ లో చేరిన వాలందరికి, ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన వాలందరికి నవీన్ యాదవ్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్/ మేజర్ న్యూస్



## ఓటు హక్కు వినియోగించుకున్న స్రవంతి

**-యువత ఓటు హక్కు వినియోగించుకోకపోవడం దురదృష్టకరం**

**-మేడ్చల్ అర్బన్ జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు చెన్నమనేని స్రవంతి**



కే పి హెచ్ బీ కాలనీ, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ లో బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు చెన్నమనేని స్రవంతి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా చెన్నమనేని స్రవంతి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. ఓటు ఉన్నవారు నూటికి నూరు శాతం ఉపయోగించుకొని పాలకులకు ఓటు వేస్తే నిజమైన ప్రజాస్వామ్యం ఫఢ్వర్లుతుందని అన్నారు. ఐదేళ్లకోసారి వచ్చే ఎన్నికలు నేతల తలరాతలు మార్చేది ఓటు వజ్రాయుధమన్నారు. పవిత్రమైన ఓటు వేసి రాబోయే ఐదేళ్లకు సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే విధంగా ఓటర్లు సహకరించక పోవడం దురదృాఎష్టకరమన్నారు. భవిష్యత్తులోనైనా యువత ఓటు హక్కును వినియోగించుకొని మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకునే విధంగా వ్యూహ రచన చేసుకోవాలని సూచించారు.

## బంజారహిల్స్ రోడ్ నెం.13లోగల పోలింగ్ స్టేషన్‌లో ఓటు వేసిన హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బంజారహిల్స్ రోడ్ నెం. 13లోని తెలంగాణ రాష్ట్ర నీటి వనరుల అభివృద్ధి సంస్థలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో గురువారం హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తన సతీమణి మాధవితోకల్సి తన ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు.

## నాంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్-మజ్లీస్ పార్టీల అభ్యర్థుల మధ్య వాగ్వివాదాలు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకుని గురువారం నాంపల్లి నియోజకవర్గంలోని సమస్యాత్మకమైన ప్రాంతాలైన మల్లేపల్లి చౌరస్తా,లక్ష్మినగర్,ఫస్ట్‌ల్యాన్సర్,అహ్మద్‌నగర్ తదితర ప్రాంతాల్లో పోలింగ్ బూత్ సమీపంలో అటు మజ్లీస్ పార్టీ అభ్యర్థి మాజీద్ హుస్సేన్,ఇటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మహ్మద్ ఫిరోజ్ ఖాన్‌లు,వారి అనుచరులు ప్రజలముందే తీవ్ర వాగ్వివాదాలకు దిగడంతో ఒక్కసారిగా ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది. సకాలంలో పోలీసు బలగాలు రంగంలోకి దిగడంతో పరిస్థితిని సద్దుమణిగించారు. ఎన్నికల పోలింగ్ శాతం భారీగా తగ్గిపోవడంతో ఆయా పార్టీల అభ్యర్థుల్లో భయాందోళనలు నెలకున్నాయి.